పౌరాణిక నాటకాలు నటప్రావీణ్యానికి ప్రతీకలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.ఆదివారం రాత్రి స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో విజయభాను నాట్యకళామండలి ఆధ్వర్యంలో జరిగిన మహాభారతంలో కీలక ఘట్టం అయిన దమయంతి స్వయంవరం నాటక ప్రదర్శనలో ఆయన మాట్లాడారు.నాటకం ఒక సమాహార కళ అన్నారు.ప్రజల్ని ప్రభావితుల్ని చేసే ఒక శక్తివంతమైన సాధనం నాటకం అని పేర్కొన్నారు.నాటకం వినోదంతో పాటు విజ్ఞానం అందిస్తుందన్నారు.తెలంగాణ సమాజంపై నాటక సాహిత్య ప్రభావం చాలా ఉందని చెప్పారు.సామాజిక సమస్యలపై పోరాటానికి ప్రజలను చైతన్యవంతం చేస్తుందన్నారు.చైతన్య వంతమైన సూర్యాపేట కళాకారుల కోసం త్వరలోనే కళాభారతి నిర్మాణానికి శంకస్థాపన చేసుకోనున్నట్లు తెలిపారు.తెలంగాణ పోరాటంపై కూడా నాటక సాహిత్య ప్రభావం ఎంతో ఉందన్నారు.మధ్యయుగం నాటి నిజాం పరిపాలనా విధానంపై వ్యతిరేక ఉద్యమాలు వచ్చిన సమాజంలో నాటక ప్రక్రియ పాత్ర అనన్య సామాన్యమైందని పేర్కొన్నారు.చరిత్రలో ప్రతి ఉద్యమం కళల్ని, కళాకారుల్ని తమ ప్రయోజనం కోసం ఉపయోగించుకుంటూనే ఉందన్నారు.సమాజానికి నాటకరంగంతో సేవలందిస్తున్న కళాకారులందర్ని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్‌గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల



శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ అన్నపూర్ణ, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్,బాలభవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో జాతరలకు పునర్వైభవం

నవతెలంగాణ-చివ్వెంల

బీఆర్ఎస్ ప్రభుత్వంలో జాతరలకు పునర్ వైభవం వచ్చిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.మండలపరిధిలోని తిమ్మాపురం శివారులో రెండు సంవత్సరాలకొకసారి జరిగే శ్రీ చౌడమ్మ తల్లి జాతరకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ... తొమ్మిదేళ్ల పాలనలో చౌడమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జాతరకు అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం తరపున చేస్తున్నట్లు వెల్లడించారు. సోమవారం చందుపట్ల, తిమ్మాపురం, మోదీనిపురం చుట్టుపక్కల గ్రామాలనుంచి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారుచివ్వెంలపీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు ఆధ్వర్యంలో చందుపట్ల నుంచి డీజే చప్పులతో, కోలాటాలతో యాదవ భక్తులు చౌడమ్మ జాతర వరకు భారీర్యాలీతో గంపలు తీసుకెళ్లారు. డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్, చివ్వెంల పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు,సర్పంచ్ జాలమానసజయరాం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



మహనీయుల జయంతికి హాజరు కానీ కలెక్టర్, ఎస్పీ

- నిరసన వ్యక్తం చేసిన దళిత సామాజిక సంఘాల నాయకులు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ల జయంతి ఉత్సవాల సన్నాక సమావేశానికి కలెక్టర్, ఎస్పీ హాజరుకాకపోవడాన్ని నిరసిస్తూ దళిత, సామాజికసంఘాల నాయకులు నిరసనతెలిపారు.ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తేదీ సమయం ప్రకటించి అందరికి సమాచారం అందించి రాకపోవడాన్ని ఖండించారు. దళిత,మహాను భావులను, దళితులను అవమానపరిచే విధంగా జిల్లా కలెక్టర్ వ్యవరించారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిన్న శ్రీరాములు,వ్యవసాయ కార్మికసంఘం నాయకులు ములకలపల్లిరాములు,మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హస్సేన్,కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోటగోపి,ఇంకా సామాజిక, దళిత సంఘాలనాయకులు ఎర్రవీరస్వామి, బొలెద్దువినయ్,డీలర్ వెంకన్న, దయానంద్, దేవయ్య,గాజుల నర్సయ్య,బచ్చలకూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.






గొర్రెలపంపిణీలో నగదు బదిలీ చేయాలని వినతి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమలకు గొర్రెల పంపిణీలో భాగంగా గొల్లకురుమల అకౌంట్‌లోకి నగదు బదిలీ చేయాలని తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కడెంలింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో అదనపుకలెక్టర్ కేశవ్ హేమంత్‌పటేల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడత పూర్తయినప్పటికీ గొల్ల కురుమల కంటే మధ్య దళారులు,ఆంధ్ర బ్రోకర్లు ఎక్కువగా లబ్ది పొందారని విమర్శించారు.కనీసం రెండో విడతలో12,782 మంది లబ్దిదారులకు అవినీతి జరగకుండా ఉండాలంటే నేరుగా వారి అకౌంట్‌లోకి నగదు బదిలీ చేయాలని కోరారు.మునుగోడు నియోజకవర్గంలో మధ్యంతర ఎన్నికల సందర్భంగా గొల్ల కురుమలకు అకౌంట్లోకి నగదు బదిలీ చేశారని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వజ్జ వినయ్ యాదవ్,గుండాల లింగయ్యయాదవ్, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు కంచుగొట్ల శ్రీనివాస్‌యాదవ్,జిల్లా నాయకులు నారబోయిన శ్రీనివాస్, పాశం వెంకట్‌నారాయణ, కుక్కల సాంబయ్యయాదవ్ ఉన్నారు.



మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌కు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే పీఏసీఎస్ పాలకవర్గం ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దొంతగాని లక్ష్మమ్మను,మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌కు సోమవారం శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా పీఏసీఎస్‌చైర్మెన్ ఎరగాని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రబీ సీజన్‌లో రైతుల ధాన్యం కొనుగోలుకు మార్కెట్ కమిటీ పాలకవర్గం సహకరించిఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో మార్కెట్ ఉపయోగపడే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ కంచర్ల మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు జక్కులమల్లమ్మ, దేవవరం మల్లేశ్వరి, కందులపద్మ, కటారి శ్రీను, మీసాల శ్రీను, దుగ్గి బ్రహ్మాం, రాయల వెంకటేశ్వర్లు, లచ్చీరాం నాయక్, గోసులశ్రీను, కార్యదర్శి పులిచింతల నరేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
మంగళవారం 04 ఏప్రిల్ 2023



ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడు ఉపేందర్ రెడ్డి కోరారు. సోమవారం నాడు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 52 ఫిర్యాదులు ప్రజల నుండి అందాయి. వీటిలో రెవెన్యూ శాఖ 44, అటవీ శాఖ 3, మునిసిపాలిటీ 2, పంచాయతీ, పోలీస్, మైన్స్ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం నాగేశ్వరరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగలక్ష్మి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

సర్పంచ్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక ఉత్తమ గ్రామపంచాయతీ గా ఎన్నికైనందుకు ఆలేరు శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సర్పంచ్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం, మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వడ్ల శోభన్ బాబు, మాజీ సర్పంచ్ చింత కింది మురళి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

• నివాళులర్పించిన కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య జయంతిని సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ పమేలా సత్పతి జ్యోతి వెలిగించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అన్నారు. గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాల ఫలితంగానే దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పీటీసీలు అనురాధ, సుబ్బురు బీరు మల్లయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం నాగేశ్వరావు చారి, జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు నరసింహ, గొర్రెల మేకల పెంపొందారుల సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి మధ్య పురం రాజు, నాయకులు బుడుమ శ్రీశైలం, ఎల్లంల సత్యనారాయణ, ర్యాకల శ్రీనివాస్, పాక జహంగీర్, అనంతారం సర్పంచ్ మల్లికార్జున్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, ఎ.అశోక్, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు డోకే బాలకృష్ణ, ఏషాల అశోక్, కొడారి వెంకటేష్, పుట్ట వీరేష్ యాదవ్, అచ్చయ్య లు పాల్గొన్నారు.



వలిగొండ : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతి కార్యక్రమాన్ని సీపీఐ(ఎం) మండల కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శివర్గ సభ్యుడు మెరుగు వెంకటేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం బుగ్గ చంద్రమౌళి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం, ఆ పార్టీ నాయకులు వేముల జ్యోతి బస్, సందెల దుర్గాప్రసాద్, శంకరయ్య ,కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో జనరిక్ మెడికల్ హాల్

• తక్కువ ధరలకే ఔషధాలు

నవ తెలంగాణ - భువనగిరి



జిల్లాకేంద్రంలోని బంజార హిల్స్‌ని సుందరయ్య భవన్‌లో దొడ్డి కొమరయ్య జనరిక్ మెడికల్ హాల్ ను ఏర్పాటు చేశారు. ఈ జనరిక్ ఔషధాల బలం ప్రభావం మోతాదు, రూపం, సమయపాలన, నాణ్యత, భద్రతాపరంగా బ్రాండ్ ఔషధాలకు సరి సమానంగా సరితూగుతాయి. ప్రజలకు తక్కువ ఖర్చులో మందులను అందించాలని ఉద్దేశంతో తెలంగాణ సాయుధ రైతాంగ విప్లవ పోరాట యోధుడు దుంపల మల్లారెడ్డి పేరుతో ప్రవేశపెట్టిన మందుల దుకాణమే జనరిక్ మెడికల్ హాల్ .

రూ.100పెట్టి కొని బ్రాండెడ్ మందులు అదే నాణ్యత అదే పరిమాణంతో అతి తక్కువ ధరకు 10 నుండి 20కి జనరిక్ మందులు లభిస్తాయి. బ్రాండెడ్, జనరిక్ మందుల ఔషధాలలో ఎలాంటి తేడా ఉండదు. బ్రాండెడ్ సంస్థలు తమ బ్రాండ్ పేరుతో వాటిని అమ్ముతాయి. జనరిక్ ఔషదాలపై ఎలాంటి బ్రాండ్ పేరు ఉండదు. ఔషధం మాత్రం అదే ఉంటుంది. ఫార్మా సంస్థల ఫార్ములాతో మందులను తయారుచేసి తక్కువ ధరక ప్రజలకు జనరిక్ మందుల షాపులలో అమ్ముతారు.

జనరిక్ మందులు మంచివే..

చాలామంది బ్రాండెడ్ మందులు నమ్ముతారు.ప్రయివేటు ఫార్మా సంస్థలు తమ సేల్స్ మేన్‌ల చేత వైద్యులు, ఆసుపత్రుల వద్దకు పంపించి బాగా ప్రమోషన్లు చేయిస్తారు. ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాలలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తారు. దీంతో వైద్యులు కూడా బ్రాండెడ్ మందులని రోగులకు రాస్తారు. జనరిక్ మందులు నేరుగా ప్రజలకు తక్కువ ధరలకు అందించాలని లక్ష్యంతో తయారుచేసినవి. జనరిక్ ఔషధాలు సరి సమానంగా పనిచేస్తూ ప్రజల ధనాన్ని ఆదా చేస్తుంది.

జనరిక్ ఔషధాలను వాడండి

సుందరయ్య భవన్ దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జనరిక్ మెడికల్ హాల్లోని ఔషధాలను కొనుగోలు చేయాలని ఆ ట్రస్ట్ చైర్మెన్ గూడూరు అంజిరెడ్డి, కార్యదర్శి ఎం డి.జహంగీర్ కోరారు. నేటి ఆధునిక సమాజంలో వైద్యానికి అధిక ఖర్చులు అవుతున్నాయని వాటిని తగ్గించడానికి తమ ప్రయత్నంగా ట్రస్టు ద్వారా జనరిక్ మందులను అందిస్తున్నామ న్నారు. విద్యావంతులు, మేధావులు, ప్రజలు ఈ జనరిక్ మెడికల్ హాల్‌ను ఆదరించాలని కోరారు.

కేసీఆర్ పాలనలో అన్ని రంగాలూ అభివృద్ధి

ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ

నవతెలంగాణ- ఆలేరుటౌన్

సీఎం కేసీఆర్ పాలనలో అన్ని రంగాలూ అభివృద్ధి చెందుతున్నాయని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, యాదాద్రి భువనగిరి ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు. తెలంగాణ పథకాలు దేశానికి ఆదర్శంగా మారాయన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే కేసీఆర్‌ని ముచ్చటగా మూడోసారి గెలిపించుకోవాలని కోరారు. రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ కేసిఆర్ కిట్ వంటి పథకాలతో ప్రతి ఇంటికి లబ్దిచేకూరుతుందని తెలిపారు. అర్హులైన పేదలకు ఇంటినిర్మాణం కోసం రూ3 లక్షలను ప్రభుత్వం అందజేయనుందని వివరించారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని ఆరోపించారు. సీఎం కేసీఆర్, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నాయకత్వంలో ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకు పోతుందన్నారు. వందల కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. మరోసారి ఆలేరు ఎమ్మెల్యేగా సునీత మహేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిచి మంత్రిగా చూడాలని కోరారుజ ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేసి గడపగడపకు కేసీఆర్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు.





మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్‌కు మాతృవియోగం

నవతెలంగాణ -ఆత్మకూర్ఎం

ఆలేర్ మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ తండ్రి బూడిద సోమయ్య మరణించి కనీసం 6 నెలలు గడవక ముందే బిక్షమయ్య గౌడ్ తల్లి బూడిద సత్తమ్మ సోమవారం మండలంలోని పారుపల్లి గ్రామంలోని స్వగృహంలో ఉదయం 8 గంటలకు అకాలంగా మృతి చెందడంతో బిక్షమయ్యగౌడ్ కు మాతృ వినియోగం కలిగింది. తల్లి మృతి చెందడంతో బిక్షమయ్య గౌడ్, వారికుటుంబసభ్యులు దిగ్భ్రాంతికి గురయ్యారు. సాయంత్రం జరిగిన అంత్యక్రియలలో పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బిక్షమయ్యగౌడ్ నుపరామర్శించినప్రభుత్వవిప్ సునీత మహేందర్ రెడ్డిలి

బూడిద సత్తమ్మ భౌతికకాయాన్ని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సందర్శించి పూలమాలు వేసి నివాళులర్పించారు, బిక్షమయ్య గౌడ్‌ను, ఆయనగౌడ్ సోదరుడు రాములు గౌడ్‌ను, వారి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె వెంట డీఎల్ డీప చైర్మెన్ మోతె పిచ్చిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి, మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి ,పారుపల్లి సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ నాయకులు పంజాల వెంకటేష్, జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీచైర్మెన్ సందీప్ రెడ్డి నివాళులు

మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ తల్లి సత్తమ్మ భౌతికకాయాన్నిజిల్లా పరిషత్ చైర్మెన్ఎలిమినేటి సందీప్ రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. బిక్షమయ్య గౌడ్ ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

నవతెలంగాణ-చౌటుప్పల్



యువత సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలని, రక్తదానం ప్రాణదానంతో సమానమని చౌటుప్పల్ సీఐ మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని రామ్‌నగర్‌లో అయాన్స్ భార్గవ్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో నివ్య హాస్పిటల్ వారి సౌజన్యంతో తొర్పు నూరి నర్సింహాగౌడ్ పుట్టిన రోజు సందర్భంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సీఐ ప్రారంభించారు. ఈ శిబిరంలో 100 మందికిపైగా యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్‌కుమార్, వేణు, ట్రస్టు చైర్మెన్ మురళి, భానుప్రకాశ్, భరత్, రిజ్జు, మున్న, శ్రీకాంత్‌రెడ్డి, శివ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మహబూబ్ పేట గ్రామంలో మారబోయిన ఉప్పలమ్మకు మంజూరైన రూ. 60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరె స్వరూప మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్ పల్లెపాటి ప్రభాకర్, వార్డు సభ్యులు మచ్చ విగ్నేశ్వర్, గాజుల రఘుపతి, మారబోయిన రాములు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సోకం మల్లేష్, మాజీ సర్పంచులు గాజుల రాజయ్య, మారబోయిన సిద్ధి మల్లయ్య పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి



ప్రజాసమస్యలపై సత్వరమే పరిష్కారం చూపాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి 40 దరఖాస్తులు అదనపు కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించి దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు వెంటనే పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్‌కు, ఆర్డీఓకు 28 దరఖాస్తులు, డీడబ్ల్యూ 2 దరఖాస్తులు, జీజీహెచ్ 1 దరఖాస్తు ,డీఆర్‌డీఏ పీడీకి 6, కలెక్టరేట్‌కు 3 దరఖాస్తులు వచ్చాయన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.మోహన్‌రావు,జెడ్పీ సీఈఓ సురేష్,కలెక్టరేట్ ఏవో శ్రీదేవి,వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.


చివ్వెంలలో...

చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలోని రైతులకు చిరుధాన్యాల సాగుపై వ్యవసాయశాఖ అధికారులు అవగాహన కల్పించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు. స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ పక్వాడ కార్యక్రమం ముగింపు వేడుకల్లో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన పోషక ఆహార ప్రదర్శనను మంత్రి అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్‌కేశవ్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు రైతులు చిరుధాన్యాల పంటలు సాగు చేయాలన్నారు. చిరుధాన్యాల వలన కలిగే ప్రయోజనాలను రైతులకు వ్యవసాయ అధికారులు వివరించాలని తెలిపారు.ఐసీడీఎస్ పీడీ జ్యోతిపద్మ మాట్లాడుతూ పోషణ పక్వాడ-2023లో భాగంగా మార్చి 20 నుంచి ఏప్రిల్ 3 వరకు జిల్లాలోని గ్రామ,మండల,జిల్లాస్థాయిలలో చిరుధాన్యాల ప్రాముఖ్యత, రక్తహీనతకు గల కారణాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.మోహన్‌రావు,సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చివ్వెంల: చిరు ధాన్యాలతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల జబ్బుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని అంగన్‌వాడీ టీచర్ అనసూర్య అన్నారు.మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు.చిరుధాన్యాల వంటకాలు ఎలా చేయాలో మహిళకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గర్భిణులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

15న మండలస్థాయి క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 15న ఎన్‌వీడీ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండలస్థాయిలో క్రీడాకారుల ఎంపిక తొండ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఉంటుందని ఆ క్లబ్ అధ్యక్షులు ఇస్లావత్ నవీన్ తెలిపారు.గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వాలీబాల్ క్రీడాకారులకు అండర్ 14 అండర్ 17, ,కబడ్డీ క్రీడాకారులకు అండర్ 14, అండర్ 17 మే నెలలో జరిగే క్యాంపునకు ఈనెల 15వ తేదీన క్రీడాకారుల ఎంపిక నిర్వహించనున్నట్టు తెలిపారు. కావున గ్రామీణ స్థాయి క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను తహసీల్దార్ శేషగిరిరావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంఈఓ నకిరేకంటి రవి, ఏపీఎం అజయ్, ఏపీఓ రవి, పశు వైద్యాధికారి బాల్తు శ్రీజ, ఇన్‌చార్జి ఎంపీఓ జానయ్య, డీటీ పద్మ, ఆర్ఐ మట్టయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



• రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకొవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా దొడ్డి కొమరయ్య చిత్రమటానికి పూలమాలలేసి జ్యోతిప్రజ్వలన గావించి జయంతి ఉత్సవాలు నిర్వహించారు.తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య ధైర్యాన్ని సేవలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్, బీసీ అభివృద్ధి అధికారి అనసూయ,డీబ్ల్యూఓ జ్యోతిపద్మ, బీసీ సంక్షేమసంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న బాధిత కుటుంబాలు నివాసాల క్రమబద్ధీకరణ కోసం జీఓ నెంబరు.58,59 కు ఈ నెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ పుష్ప సోమవారం కోరారు.జీఓనెంబరు.58ప్రకారం 125గజాల లోపు నివాసం ఉంటే ప్రభుత్వం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తుందన్నారు.జీఓ 59ప్రకారం 126గజాలు నుంచి ఎక్కువుంటే నిర్ణీత ఫీజు చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు.మండలంలోని బాధితులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఔ

పదవతరగతి పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్రవ్యాప్తంగా పది పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి.మండలంలోని చివ్వెంల, తిరుమలగిరి పాఠశాలలో పరీక్షలకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు రాసేందుకు చివ్వెంల 280, తిరుమలగిరి 129 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు.సోమవారం రెండు పరీక్షాకేంద్రాలలో విద్యార్థు లందరూ పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షా సమయానికంటే ముందే విద్యార్థులు కేంద్రాలకు చేరుకున్నారు. వారికి కేటాయించిన గదులను హాల్ టికెట్ల వారీగా నోటీస్ బోర్డులపై అంటించగా.. విద్యార్థులు గుమికూడి వెతుకులాడుకున్నారు. విద్యార్థులు, వారు తల్లిదండ్రులతో పరీక్షా కేంద్రాల వద్ద సందడి కనిపించింది.

తిరుమలగిరి : మండలకేంద్రంలో ఏర్పాటు చేయబడిన పదవ తరగతి నాలుగు పరీక్షా కేంద్రాలలో మొదటిరోజు పరీక్ష ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా జరిగినాయని మండల విద్యాధికారి శాంతయ్య తెలిపారు.వశిష్ఠ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 160 మంది విద్యార్థులకు159 మంది విద్యార్థులు 01 ఒక్కరు గైర్హాజరయ్యారు,అదేవిధంగా జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 160 మంది విద్యార్థులకు 160 మంది, కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 150 మందికి 150 మంది, ఫాతిమా ఇంగ్లీష్ మీడియంస్కూల్‌లో 160 మందికి 160 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు.



వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని రాఘవేంద్ర సూపర్ మార్కెట్ ముందు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కన్నె గుండ్ల పుష్పావతి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కన్నె గుండ్ల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. 200 మంది బాటసారులకు నిమ్మరసంతో పాటు మంచినీరును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు అడ్డగిరి రవికుమార్, స్వామి, గోపి, మాశెట్టి చిరంజీవి, స్వామి, రమేష్, చేపూరి అనంతరాములు, బూరుగు శ్రీనివాస్, రాము, నరేష్ పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యకు ఘననివాళి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ వైస్‌చైర్మన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్ ఎల్సోజు నరేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

7న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నూతనకల్

ఈనెల 7న మండల కేంద్రంలో జరిగే బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీటీసీ గార్దుల రజిత లింగరాజు,మాజీ ఎంపీపీ తాడూరు లింగయ్య కోరారు.సోమవారం మండలపరిధిలోని ఎర్రపాడు గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి కనకటి మహేష్, వార్డు సభ్యులు మధుసూదన్,మల్లయ్య పాల్గొన్నారు.

అసంతృప్తిగా ప్రజలు

నవతెలంగాణ-కోదాడరూరల్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజలెవరు సంతోషంగా లేరని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని 13వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ లంకెలరమ నిరంజన్‌రెడ్డితో కలిసి హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు.రానున్న ఎన్నికల్లో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు.రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు చేయడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు లంకెల రమానిరంజన్‌రెడ్డి, మైనార్టీ నాయకులు జబ్బార్, (రాష్ట్ర నాయకులు ఆవుదొడ్డి ధనమూర్తి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కందుల కోటేశ్వరరావు, రజనికాంత్, కొమరగిరి రంగారావు, లింగారెడ్డి, దాదావలి తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధిద్దాం

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధిద్దామని బీఎస్పీ రాష్ట్ర ఈసీ సభ్యులు పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు.పట్టణంలోని గాంధీ పార్కు వద్ద దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకలను బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య పాత్ర కీలకమైనదని కొనియాడారు. భూమి కోసం భుక్తి కోసం తరతరాల బానిస బతుకుల విముక్తి కోసం పోరాడి తుపాకీ తూటాలకు నేలకొరిగిన తెలంగాణ తొలి అమరుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి గుండెల ధర్మేందర్, జిల్లా అధ్యక్షులు బుడిగ మల్లేష్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి ఉపేందర్, మహిళా కన్వీనర్ వెంపటి నాగమణి, బీవీఎఫ్ కో కన్వీనర్ ముదిగొండ నాగయ్య, నాయకులు గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోనే తహసీల్దార్ కార్యాలయంలో దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయశ్రీ, డీటీ సుధారాణి,ఆర్ఐ షరీఫ్, ఏఆర్ఐ సూర్యనారాయణ, సుశీల, వీఆర్ఏలు ఎస్‌కె.ఖాశీం,ఎండి ఇబ్రహీం,లచ్చిమల్ల నర్సింహారావు, వీరబాబు ,నవత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

పోషక విలువలతో కూడిన ఆహారం తినాలి

నవతెలంగాణ-సూర్యాపేట

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు పౌష్టిక ఆహారానికి చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని 34 వ వార్డ్ కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్ అన్నారు.సోమవారం స్థానిక 34 వ వార్డులోని హ్యాబట్‌నగర్‌లోని అంగన్వాడీలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం పిల్లలతో వెల్ బేబీ షో నిర్వహించారు.వివిధ ఆటలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోపాల్‌రావు,అంగన్వాడీ టీచర్లు అరుణ,సలేపభేగం, ఎస్‌కె.జుబేదాభేగం, ఆశావర్కర్ సక్కుబాయి,ఆర్‌పీ రోజా, అశ్విని, రాధా,టి.దుర్గ ,అమర్ ,రఘు,శ్రీకాంత్ ,జహీర్ పాల్గొన్నారు.





మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ

నల్లగొండ కలెక్టరేట్:ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేస్తామని మాయ మాటలు చెబుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తుందని మహాజన సోషలిస్ట్ పార్టీ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ ఆడేపు నాగార్జున మాదిగ, ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా ఇన్చార్జి బోడ సునీల్ మాదిగ విమర్శించారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి కార్యాలయాల ముట్టడిలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయాన్ని ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1994 లో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభమైన సంవత్సరం నుండి నేటి వరకు భారతీయ జనతా పార్టీ షెడ్యూల్ కులాల వర్గీకరణకు అనుకూలమనే చెబుతు పార్లమెంట్లో బిల్లు పెట్టి షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయడం లేదని ఆరోపించారు. ఎంఎస్పి నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జి బకరం శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జులు కొమిరి స్వామి మాదిగ, మడుపు శ్రీను మాదిగ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ మాదిగ ఎమ్మార్పీఎస్ నలగొండ జిల్లా కో కన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగ, నల్లగొండ మండల ఇన్చార్జి బొజ్జ దేవయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమలకు నగదు బదిలీ చేయాలి

నల్లగొండ కలెక్టరేట్:గొర్రెల పంపిణీ పథకంలో గొల్ల కురుమలకు నగదు బదిలీ చేయాలని తెలంగాణ గొర్రెల, మేకల, పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య కోరారు. జీఎంపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా పైలెట్ ప్రాజెక్టు కింద మునుగోడు మండల పరిధిలోని గొల్ల కురుమలకు నగదు బదిలీ చేశారని తెలిపారు. ప్రస్తుతం రెండో విడత గొర్రెల పంపిణీ చేయాలని ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న తరుణంలో మొదటి విడతలో యూనిట్లు రాకుండా మిగిలిపోయిన వారికి, రెండో విడత లబ్ధిదారులకు నగదు బదిలీ ద్వారా పథకాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ గౌరవ సలహాదారులు బండారు శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు ముక్కాల యాదయ్య వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, కల్లుగీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



అంత్యక్రియల ఖర్చులను నియంత్రించాలని వినతి

నవతెలంగాణ- చిట్యాల టౌన్

చిట్యాల పట్టణంలోని పేద ,మధ్య తరగతి వారికి సంబంధించిన వ్యక్తులు మరణించినట్లయితే అంత్యక్రియలకు అయ్యే ఖర్చు సుమారుగా లక్ష రూపాయలు దాటుతుందని ఖర్చులను నియంత్రించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రెడ్డి యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి , కమిషనర్ రామ్ దుర్గారెడ్డి రెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, చిట్యాల రెడ్డి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు బొబ్బలి శివ శంకర్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పాటి మాధవరెడ్డి ,తోకల నరేందర్ రెడ్డి ,వరకాంతం భాస్కర్ రెడ్డి, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, జగిని భిక్షం రెడ్డి, గోధుమ గడ్డ యాదిరెడ్డి, గోధుమ గడ్డ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు 52 మంది విద్యార్థుల గైర్హాజర్

నల్లగొండ కలెక్టరేట్: జిల్లా వ్యాప్తంగా 107 కేంద్రాలలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి పరీక్షలకు 19 216 మంది విద్యార్థులకు 19 164 మంది విద్యార్థులు హాజరు కాగా 52 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. కాగా పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితోపాటు జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి సంబంధిత స్పెషల్ స్క్వాడ్ అధికారులు పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

కాంగ్రెస్, బీజేపీ నాయకులు దద్దమ్మలు, సన్నాసులు

- కాంగ్రెస్ ను పూర్తిగా తరిమి కొడితేనే జిల్లా అభివృద్ధి
- మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



కాంగ్రెస్, బిజెపి నాయకులు సన్నాసులు, దద్దమ్మలని, నల్లగొండ జిల్లా నుంచి కాంగ్రెస్ ను పూర్తిగా తరిమికొడితేనే జిల్లా అభివృద్ధి చెందుతుందని మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అన్నారు. నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అధ్యక్షతన మండల పరిధిలోని చందనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గత 20 ఏళ్ల పాలనలో సన్నాసుల వల్ల జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని, నాలుగేళ్ల కాలంలోనే ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి హయాంలో సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్ రెడ్డి సహకారంతో ఎంతో అభివృద్ధి చెందుతుంది అన్నారు. నాలుగేళ్ల కాలంలోనే 1500 కోట్లతో అభివృద్ధి కోసం నిధులు తెచ్చిన ఘనత భూపాల్ రెడ్డి ది అని, కష్టపడి అభివృద్ధి చేసే నాయకుడిని కాపాడుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సమీక్ష కోసమే ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలోని అమలు అవుతున్నాయని ప్రజా ప్రభుత్వాన్ని ఆదుకొని ఆదరించాలన్నారు. ప్రధాని మోడీ నియంత్రత్వ పాలనను నిలదీస్తున్న కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టే కుట్రలో భాగంగానే కేసులో పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. జడ్పీ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమావేశంలో విన్నదానిపై గ్రామంలో అభివృద్ధిపై చర్చ పెట్టాలని టీఆర్ఎస్ టీఆర్ఎస్ గా మార్పు ఎంతో చారిత్రాత్మకమన్నారు. పేదలపాటి టిఆర్ఎస్ మాత్రమేనని బిజెపి పేదల పార్టీ కాదని వ్యాపార పార్టీ అన్నారు ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న నరేంద్ర మోడీకి అనున రోజుల్లో ప్రజలు చర్మ గీతం పాడుతారని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణ జాతిపిత కెసిఆర్ అని 14 ఏళ్ల పోరాటం తర్వాత తెలంగాణ తెచ్చి 24 గంటలు ఉచితంగా కరెంటు ఇస్తున్న ఘనత కేసీఆర్ అన్నారు. పెట్టుబడి సాయంతో పాటు రైతు బీమా కల్యాణ లక్ష్మి షాది ముబారక్ ఆసరా పింఛన్లు కేసీఆర్ కిట్ గురుకులంలో విద్య ప్రతి ఇంటికి నల్ల నీరు తో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కారు గుర్తుపై ఓటేసి కెసిఆర్ పాలనకు మద్దతు పలకాలని సూచించారు అనంతరం కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ మొదటి సైదిరెడ్డి, చీర పంకజ్ యాదవ్, కటికం సత్తయ్య గౌడ్, వెంకట్ రెడ్డి మల్లికార్జునరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ నాగరత్నం రాజు బకరం వెంకన్న బక్కయ్య సర్పంచ్ మనెమ్మ రమేష్ ఎంపీటీసీ ఇందిరమ్మ వెంకన్న సంకుదనలక్ష్మీ గాదెరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండా శ్రీశైలం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



అకాల వర్షాలకు పంటను నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండా శ్రీశైలం పేర్కొన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావుకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల చిట్యాల మండలానికి పంట నష్టాన్ని అంచనా వేయడానికి వచ్చిన అధికారులు ఎర్రగా మారిన వారికి మాత్రమే నష్టపరహారం వస్తుందని, పాల దశలో పచ్చగా ఉన్న వాటికి నష్టపరిహారం రాదు అని చెప్పడం సరైనది కాదన్నారు. ఈని, పాల దశలో, పచ్చగా ఉన్న వరికి వడగండ్ల వాన తాకి పంట నష్టం జరిగిందని తెలిపారు. జిల్లాలోని చిట్యాల, మునుగోడు, గుర్రంపోడు, మర్రిగూడెం, దేవరకొండ మండలాల్లో అకాల వర్షం కురిసిందని గ్రామాల వారిగా, రైతుల వారిగా పంట నష్టాన్ని నిష్పక్షపాతంగా అంచనా వేసి ఎకరానికి 20వేల రూపాయల నష్టపరహారాన్ని చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మామిడి, నిమ్మ, బత్తాయి, బొప్పాయి, ఇతర కూరగాయల పంటలకు 35 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని, వచ్చే వాన కాలంలో ఎరువులు, పురుగుల మందులను ఉచితంగా అందజేయాలని, గతంలోని పంట రుణాలను మాఫీ చేయాలని, రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నరసింహ, నన్నూరి వెంకట్ రెడ్డి, చాపల మారయ్య, ఎస్. మల్లేశం అవిశెట్టి శంకరయ్య, అరూరి శ్రీను, ఎన్. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు రాకుండా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలి

రైతులకు ఇబ్బంది రాకుండా మండలానికి మూడు నుండి నాలుగు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండా శ్రీశైలం పేర్కొన్నారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావుకు తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.

ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం



- ఎస్పీ అపూర్వ రావు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం జగిని వారు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా ఎస్పీ అపూర్వా రావు అన్నారు.జగిని టెక్స్ టైల్స్, జగిని డెంటల్ కేర్ సంస్థల ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడుతూ సమాజ సేవా కార్యక్రమాలలో జగిని సంస్థల అధినేత జగిని వెంకన్న నిరంతరం ముందుండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జగిని సంస్థల అధినేత జగిని వెంకన్న, నల్లగొండ డిఎస్పి నర్సింహ రెడ్డి, సీఐలు అది రెడ్డి, గోపి, శ్రీనివాస్, ఎస్సై రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

5న ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ -నకిరేకల్

ఈనెల 5న యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు టాప్రా డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు చాపల అంజిరెడ్డి, పట్టేటి కృష్ణయ్య తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని హైదరాబాద్ మ్యాక్స్ విజన్ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



కంటి వెలుగు దేశానికి ఆదర్శం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

కంటి వెలుగు దేశానికి ఆదర్శమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చౌడంపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని కంటి చూపు మెరుగుపరచుకోవాలని సూచించారు. అనంతరం రూ. 5 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రెగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ దుబ్బ మధు, ఎంపీటీసీ శ్రీ రామోజీ జయలక్ష్మి వెంకటేశ్వర్లు, వైద్యాధికారి సారా సుల్తానా, క్షేత్రస్థాయి వైద్య అధికారి బడుగు శ్రీరాములు, మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి తదితరులు.పాల్గొన్నారు.

జువ్వి గూడెంలో..

మండల పరిధిలోని. జువ్వి గూడెంలో.. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ సూది నరేందర్ రెడ్డి , గ్రామ సర్పంచ్ సూది రెడ్డి ప్రేమ లత సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో అక్కెనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనివాస్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వాగ్దానాలను విస్మరించిన కేసీఆర్

చిట్యాల:కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు వాగ్దానాలను విస్మరించారని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి. శ్రవణ్ కుమార్ విమర్శించారు. ఆ పార్టీ గుండ్రంపల్లి శాఖ సమావేశం కేతరాజు అంజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరై శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గత ఎన్నికల ముందు రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని , నిరుద్యోగ భృతి, లక్ష ఎకరాలకు సాగునీరు, నియోజకవర్గానికి 100 పడకల హాస్పిటల్ వంటి వాగ్దానాలు నేటికీ అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఎండి అక్బర్ ,శాంతి సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి జిల్లా సత్యం, రైతు సంఘం నాయకులు బొబ్బల శంకర్ రెడ్డి, బొడిగ బక్క శెట్టి, తదితరులు పాల్గొన్నారు.



నమ్మించి మోసగించిన భార్యాభర్తలు అరెస్ట్

● వివరాలు వెల్లడించిన ఏసీపీ వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మాయమాటలతో (వలపు) పేరుతో యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి భక్తులను వలవేసి అమానుష ప్రాంతాలకు తీసుకువెళ్లి మాయ మాటలు చెప్పి నమ్మించి చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి దాడి చేసి డబ్బులు దొంగలిస్తున్న భార్య భర్తలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఏసీపీ వెంకట్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. వికారాబాద్ జిల్లాకు చెందిన అడిగోముల ఎల్లారెడ్డి శనివారం శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దైవదర్శనం ముగించుకొని, ఆదివారం తిరుగు ప్రయాణంలో భాగంగా యాదగిరిగుట్ట డిపోకు చెందిన బస్సు ఎక్కి ఇంటికి వెళు తున్నాడు. అతని దగ్గర డబ్బులు గమనించిన ఇద్దరు భార్యభర్తలు వలపు పేరుతో వల వేసి అతనికి మాయమాటలు చెప్పారు. సురేంద్రపురి సమీపంలో బస్సు నుండి దిగారు. అతన్ని వారు చెట్టు పొదల్లోకి తీసుకెళ్లారు. అతన్ని కర్రలతో కొట్టారు. బాధితుడు స్పృహ లేకుండా పడిపోవడంతో అతని వద్ద 28వేల వేల నగదుతోపాటు సెల్ ఫోన్ అపహరించుకొని పారిపోయారు. కొద్ది దూరంలో ఉన్న రైతు గమనించి బాధితునికి దగ్గరకొచ్చి చూడగా అతను అపస్మారక స్థితిలో ఉండడాన్ని గమనించి100 నెంబర్‌కు డయల్ చేశాడు. రూరల్ సీఐ వెంకటయ్య సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తును ప్రారంభించారు.ఈ క్రమంలో రాయగిరి చౌరస్తా వద్ద అనుమానంగా కనిపించిన వారిద్దర్ని అదుపులో తీసుకొని విచారించారు. విచారణలో వారే చేసినట్టు తేలడంతో అరెస్టు చేశారు. భార్యాభర్తలైన ఆలకుంటల్ ఇంజర్, అలకుంట్ల శైలజ, అలియాస్ సాలు పై కేసు నమోదు చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసును 24 గంటల లోపే చాకచక్యంగా ఛేదించిన రూరల్ సీఐ వెంకటయ్య ఆధ్వర్యంలో ఎస్సైలు హెచ్.రాఘవేందర్ గౌడ్, జి.సైదులు, సిబ్బంది అశోక్ రెడ్డి, నరేందర్, శ్రీను, రాజేష్‌లను డీసీపీ ఎం.రాజేష్ చంద్ర, ఏసీపీ వెంకట్ రెడ్డి అభినందించారు.

వంటగదికి శంకుస్థాపన

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో మన ఊరు -మన బడి కార్యక్రమంలో భాగంగా విజయ డయాగ్నొస్టిక్ సెంటర్స్ లిమిటెడ్ వారి సౌజన్యంతో రూ.30 లక్షలతో నిర్మించనున్న మోడ్రన్ వంటశాలకు సోమవారం కల్లూరి వెంకట రమణ రెడ్డి , చకిలం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ కుమార్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి , బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, కల్లూరు శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్ బల్ల మురళి , పాఠశాల చైర్మన్ శ్రీనివాస్, గొర్రెంకల సాయి తదితరులు పాల్గొన్నారు.

బూడిద సత్తెమ్మ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్ మాతృమూర్తి బూడిద సత్యమ్మ (85) అకాల మరణం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్,ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ , శాసన సభ్యురాలు గొంగిడి సునీత , డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బిక్షమయ్య కుటుంబ సభ్యులకు సంతాపం ప్రకటించారు. సంతాపం తెలిపిన వారిలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, నార్మల్ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, మోటకొండూరు జెడ్పిటిసి చాడ వెంకటరెడ్డి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉన్నారు.

'వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారం'

నవతెలంగాణ-గుండాల

రాష్ట్రంలో బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం బీజేపీయేనని,వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గుండాల మండలంలోని మరిపడిగ గ్రామంలోని వివిధ పార్టీలకుచెందిన వారు బీజేపీలోచేరారు. ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు సింగారం రాజు,సింగారం నరేష్,బొంగు కుమార్,ఎనగందుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య జయంతి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని సోమవారం. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య గోపాల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి తాడన పీడన నుండి విముక్తి కోసం ఎందరో సామాన్యులు అసామాన్యమైన పోరాటం ఉందని అన్నారు. మట్టి మనుషులు వెట్టికి దోపిడీకి పీడనకు వ్యతిరేకంగా చేసిన పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఓఎస్‌డి ఆచార్య అల్వాల రవి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆకుల రవి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ లక్ష్మీప్రభ, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నార్కట్ పల్లి లో ....

తెలంగాణ సాయుద పోరాటతొలి దశ ఉద్యమ కారుడు దొడ్డి. కొమరయ్య జయంతి పురస్కరించుకొని మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల. సత్తయ్య యాదవ్. ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో దొడ్డి కొముర య్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ స్రవంతి. వెంకటేశ్వర్లు. జెనిగ. కనకయ్య యాదవ్,. మట్టిపల్లి. శ్రీను. జలందర్. నర్సింహ. జలా. సైదులు. బాలు. మహేష్. ముంత. వెంకన్న. శేఖర్. శ్రీను. శివ. శ్రీకాంత్. పవన్.తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొమరయ్య చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికటి సత్యం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బోలుగురి నరసింహ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చాపల శ్రీను,ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దుబ్బ వెంకన్న, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బండారి శంకర్, బండారి శీను, మందుల పాండు, మిరియాల బీరప్ప,కురుమూర్తి ముత్తయ్య, ఎండి జానీ మియా, మల్లేష్ , పాలకూరి నరసింహ,తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్:తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోధుడు తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య96వ జయంతి సందర్భంగా సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎద్దుల పూరి కృష్ణ ,బట్టు ఐలేష్ , ఎర్పుల పరమేష్, తాండూరు చంద్రం, కుక్కల మోహన్ కొసనం అశోక్, అద్దెల సుధీర్ రెడ్డి, అమరోజు నవీన్ ,అమరోజు మదన్ ,జిట్టా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

నవతెలంగాణ- చిట్యాల టౌన్

చిట్యాల పట్టణంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో పదోతరగతి పరీక్షకోసం విద్యార్థులు 153 మంది, న్యూ లిటిల్ ఫ్లవర్ పరీక్ష కేంద్రం నందు 180మంది, గ్రీన్ గ్రో హై స్కూల్ నందు 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. మండలంలోని పరీక్షా కేంద్రాలను రాష్ట్ర పరిశీలకులు రమణ కుమార్ సందర్శించారు, ఈ సందర్శనలో మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ పాల్గొన్నారు.

నకిరేకల్:పట్టణంలోని పది పరీక్ష కేంద్రాల వద్ద పర్యవేక్షణ లోపించింది. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు లేకపోవడంతో యువకులు కేంద్రాల వెనుక భాగం నుండి విద్యార్థులకు చీటీలు అందిస్తున్న పరిస్థితి ఉంది. నారాయణ స్కూల్ వద్ద కొంతమంది యువకులు పాఠశాల వెనుక వైపు నుండి పిట్టగోడల మీద నిలబడి పరీక్ష రాస్తున్న విద్యార్థులకు చీటీలు అందించారు. పరీక్ష కేంద్రాల వెనుక భాగంలో పర్యవేక్షణ లేకపోవడంతో యువకులు చిటీలు అందిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి కేంద్రాల నలుమూలల పర్యవేక్షణను పటిష్టం చేయాలని కోరుతున్నారు.

నార్కట్‌పల్లి:పదవ తరగతి పరీక్షలు మండల వ్యాప్తంగా ఐదు కేంద్రాల్లో సోమవారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. 751 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 748 విద్యార్థులు హాజరైనట్టు మండల విద్యాధికారి కుకుట్ల నరసింహ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నార్కట్‌పల్లి 200 మంది విద్యార్థులు ఎస్పిఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 230 మంది విద్యార్థులకు గాను227 మంది, విద్యార్థులు హాజరయ్యారు శ్రీ చైతన్య నార్కట్ పల్లి లో 139, అమ్మనబోలు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో82, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బ్రాహ్మణ వెల్లంల లో 100 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.

మునుగోడు:పదవ తరగతి విద్యార్థులకు ప్రారంభమైన ఫస్ట్ రోజు తెలుగు పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మునుగోడు మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , సెయింట్ జోసెఫ్ ప్రైవేట్ పాఠశాలలో



పరీక్షలు ప్రారంభం కాగా మొదటి రోజు పరీక్షకు మండలంలోని 367 మంది విద్యార్థులకు 367 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై పరీక్షలను రాసినట్లు చీఫ్ సూపర్డెంట్ తెలిపారు మొదటి రోజే జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం , స్థానిక తాసిల్దార్ కృష్ణారెడ్డి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు . పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై సతీష్ రెడ్డి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమల్లో ఉంచారు .

లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న రామచంద్ర యాదవ్

నవతెలంగాణ -భువనగిరిరూరల్

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో కొత్త వరవడి సృష్టిస్తూ ప్రజాసమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తూన్న యువ నాయకులు రామచంద్ర యాదవ్ కి యాదాద్రిభువనగిరి జిల్లా యాదవ సంఘం నాయకులు భువనగిరిలో ఘనస్వాగతం పలికి, యాదగిరిగుట్టలో వారిని శాలువాతో సన్మానించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల ప్రజా పరిషత్ చైర్మన్ నరాల నిర్మలా వెంకటస్వామి యాదవ్,వెన్నెల జన్ని,సురేష్ యాదవ్,పుట్ట వీరేష్,నరాల రాజు,రాజకుమార్,రాసాల దయాకర్,మేకల బాలు తదితర యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్‌చైర్మెన్

నవతెలంగాణ- చిట్యాలటౌన్

మున్సిపాలిటీ పరిధిలోని 1 వార్డు శివనేనిగూడెంలో పలు అభివృద్ధి పనులను సోమవారం, మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మెన్ మెండే సైదులు, కో ఆప్షన్ మెంబర్ రుద్రవరం పద్మ యాదయ్య ,బొబ్బిలి బిక్షం రెడ్డి, కన్నబోయిన శ్రీశైలం, జిట్టా చంద్రకాంత్ ,దాసరి నరసింహ, రాజిరెడ్డి ,సత్తిరెడ్డి ,కృష్ణ ,గండమల్ల శంకర్, గోలి భాస్కర్, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు



బహుజన విప్లవ వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి

నవతెలంగాణ- మోటకొండూర్

బహుజన విప్లవ వీరుడు తొలి బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో రాష్ట్రంలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కల్లుగీత కార్మికులు ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదని తెలంగాణ కలుగీత కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు తండ పాండు రంగయ్య గౌడ్ అన్నారు.సోమవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో కేజీకేఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 313వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సొసైటీ అధ్యక్షులు. సంఘం మండల సహాయ కార్య దర్శి గాజుల బాలరాజు కేజీ కేఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి కొమ్మగాని ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు గడ్డం అంజయ్య, స్థానిక సొసైటీ ఉపాధ్యక్షులు లోడే ఉప్పలయ్య,సంఘం నాయకులు గాజుల స్వామి, దూడల కొమరయ్య.బోల్లేపల్లి సత్తయ్యా. గడ్డం యాదగిరి, లోడే మల్లేశా, బోలగాని రాములు, వంగల స్వామి , గడ్డం వెంకటేష్, వంగాల మల్లేశా, గాదగాని నర్సింలు , తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

నవతెలంగాణ- భువనగిరిరూరల్



యాదాద్రి భువనగిరి జిల్లాలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. రామన్నపేటలో పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, వలిగొండలో భువనగిరి డీఈఓ నారాయణరెడ్డి తనిఖీ చేశారు. మొత్తం 8986 విద్యార్థులకు గాను 8970 మంది విద్యార్థులు హాజరుకాగా, ప్రయివేటు విభాగంలో ఐదుగురికి గాను ఇద్దరు హాజరయ్యారు. 24 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 24 పరీక్ష కేంద్రాలలో తనిఖీ చేశారు. పదిమంది మండల విద్యాధికారులు, తహసీల్దారులు, మండల అభివృద్ధి అధికారులు 10 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలో మొదటి రోజు 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

ఆలేరుటౌన్ : మండల కేంద్రంలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగాజరిగాయి. మొత్తం మూడు పరీక్ష కేంద్రాల లో మొదటి రోజు తెలుగు పరీక్షకు 560 మందికి గాను 560 మంది విద్యార్థులు హాజరయ్యారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) ఆలేరు కేంద్రంలో 200మంది, బీఎస్‌డబ్ల్యూ .ఆర్ఎస్ ఆర్పి.ఆర్పి ఆలేరు కేంద్రంలో 195మంది, జేఎంజే. హై స్కూల్ ఆలేరు కేంద్రంలో 165మంది విద్యార్థులు హాజరయ్యారు. అన్ని పరీక్ష కేంద్రాలలో వందశాతం విద్యార్థులు తెలుగు పరీక్షకు హాజరయ్యారని మండల విద్యాధికారి . జంగిటి కృష్ణ తెలిపారు.

ఆత్మకూర్ ఎం : మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన పదోగతి పరీక్షా కేంద్రంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని 214 మంది విద్యార్థులకు గాను 213 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యారని, ఒక్క విద్యార్థి పరీక్షకు గైర్హాజరైనట్లు ఎంఈఓ వి .శ్రీధర్ ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ .మాధవరెడ్డిలు తెలిపారు.

పేదల సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం

నవతెలంగాణ-బొమ్మలరామారం

75 ఏండ్ల స్వాతంత్ర్య భారత దేశంలో గ్రామీణ పేదల సమస్యల పరిష్కారంలో పాలకవర్గాలు దారుణంగా విఫలమయ్యాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకల శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలోని సోమవారం ఆ పార్టీ పార్టీ గ్రామ శాఖ సమావేశం నరేష్ అధ్యక్షతన నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నరేష్, రమేష్, బాలకృష్ణ, మైలారం, లక్ష్మయ్య,ముక్కల పుల్లమ్మ ,నరసమ్మ, శామంత, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న భూ నిర్వాసితుల ఆందోళన

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండ గ్రామస్తులు చేస్తున్న ఆందోళన సోమవారం 19వ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, మోహన్, దసిరం నాయక్, గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో సౌకర్యం కల్పించిన్న సర్పంచ్

నవతెలంగాణ- బొమ్మలరామారం

మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో పదోవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయడానికి ఇబ్బంది కలగకుండా ఉచితంగా రవాణా సౌకర్యం గ్రామ సర్పంచ్ బీరప్ప ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ .. ఎగ్జామ్స్ రాసి ఒక జిల్లాలో ఒక మండలంలో ఫస్ట్ ర్యాంక్ రావాలని , తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కట్ట సాయి రెడ్డి, వార్డ్ నెంబర్ మోత్కుపల్లి మహేందర్ ఉన్నారు.

కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- ఆత్మకూర్ఎం

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా జీవిస్తున్నారని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కూరెళ్ల గ్రామంలోని లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో నిర్వహించిన కూరెళ్ళ క్లస్టర్ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు .రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తున్న కేసీఆర్‌కు అండగా ప్రజలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి , బీఆర్ఎస్‌రాష్ట్ర నాయకులు మోతె సోమిరెడ్డి ఉమ్మడి జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి , డీఎల్‌డీప చైర్మెన్ మోతె పిచ్చిరెడ్డి పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ కూరెళ్ళ క్లస్టర్ కన్వీనర్ భాషబోయిన ఉప్పలయ్య రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

బిక్షం వర్ధంతి సభ

ఆలేరురూరల్ : మండలంలోని కొల్లూరు గ్రామంలో ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకుడు బిక్షం 16వ వర్ధంతి కార్యక్రమానికి ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సుంచు యాకుబ్, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజడి కుమార్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్మారక స్థూపం వద్ద సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జెండాలను రాములు వెంకటేశులు ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు .ఈ కార్యక్రమంలో రాజయ్య పద్మా సుదర్శన్ ,జనార్థన్ ,సీత ,ఉపేంద్ర, ఉమా ,బాబు, కొమరయ్య అంజయ్య ,రమేష్ స్వామిపాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య జీవితం నేటి యువతకు ఆదర్శం

నవతెలంగాణ - భువనగిరి

తెలంగాణ రైతాంగ ఉద్యమంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య అమరత్వం, త్యాగం నేటి యువతకు ఆదర్శం కావాలని భువనగిరి జిల్లా ప్రాదేశిక సభ్యులు సుబ్బూరు బీరుమల్లయ్య అన్నారు. సోమవారం స్థానిక అమరవీరుల సంస్మరణ స్థూపం వద్ద జరిగిన దొడ్డి కొమురయ్య 96వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రావుల రాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజకీయ,ప్రజా, సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, కొడారి వెంకటేష్, బండారు రవివర్ధన్,నల్ల చంద్రస్వామి, ఇటుకల దేవేందర్, కానుగంటి శ్రీ శైలం, వడ్డేపల్లి దాస్, బాసాని మహేందర్, చల్లగురుగుల రఘుబాబు, అందె నరేష్, సురువంగ ప్రకాష్,సుబ్బూరు రమేశ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్: మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో, కురుమ సంఘం నాయకులు బండారు నర్సింహ ఆధ్వర్యంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో చిన్నకొండూరు రోడ్డు చౌరస్తాలో సోమవారం దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం , వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక కొమురయ్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండమీది మల్లేశం, పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు దండ అరుణ్‌కుమార్, చిన్నం బాలరాజు, గోశిక స్వామి, భావండ్లపల్లి స్వామి, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, దాడి సురేందర్‌రెడ్డి, దేప రాజు, చింతకింది పాండు, గుర్రం నర్సింహ, అరిగె లింగస్వామి, నారి బాలరాజు పాల్గొన్నారు.

రామన్నపేట : పట్టణ కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతిని సోమవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొరిగె నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జల్లెల పెంటయ్య, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కందుల హనుమంతు, మోటె లక్ష్మణ్, ఈతాపుల రాజు, గొరిగె బీరప్ప, కందుల హనుమంతు, కల్లూరి నగేష్, సిందం లింగయ్య మిర్యాల మల్లేష్, మోటె రమేష్, మోటె రాజు, గొరిగె కృష్ణ, బండ గణేష్, మోటె మధు, మోటె మహేష్, ఎర్ర అంజయ్య, మల్గా లింగయ్య, జమ్మి నరేష్, కొండె మల్లేష్, మోటె మల్లేష్, గొరిగె బక్కులు, సీర మహేష్, కొండె నవీన్, పరశురాములు, మోటె వెంకటేష్, మోటె బీరప్ప, మోటె లింగస్వామి, సిందం ఉపేందర్, ఎమ్మె శ్రీకాంత్, మోటె క్రాంతి, మోటె అనిల్, మోటె చరణ్, మోటె నవీన్, మల్గా నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి



చౌటుప్పల్



ఆలేరుటౌన్



రామన్నపేట

ఆత్మకూర్ ఎం : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని పరిషత్ కార్యాలయంలోదొడ్డి కొమురయ్య చిత్రపటానికి ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి ఎంపీ ఓ పద్మ ఏవో రమేష్ పంచాయతీ కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని టంగుటూరు గ్రామంలో ఉపసర్పంచ్ నీల రామన్న ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాహుల్, వార్డు సభ్యులు జాలపు శేఖర్ రెడ్డి ,చింత కింది నరసింహులు, రామ్ నర్సింహారెడ్డి ,కళ్లెపు రమేష్, శ్రీనివాసు ,సాయినాథ్ ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : తెలంగాణ బానిస సంకెళ్ల విముక్తి కోసం రజాకార్లకు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య ని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం ఉధృతం చేయాలని, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బీర్ల అయిలయ్య అన్నారు. పట్టణంలో సోమవారం రఘునాథపురం రోడ్డులో దొడ్డి కొమురయ్య 96వ జయంతి సందర్భంగా విగ్రహానికి కురుమ సంఘం ఆధ్వర్యంలో బీర్ల ఐలయ్య పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఎగిడి లక్ష్మణ్ , ఎం ఏ. ఎజాజ్ కే. వెంకటేశ్వరరాజు,మహేందర్, ఎగిడి. మల్లయ్య, ఉప్పలయ్య, జూకంటి ఉప్పలయ్య, ఎగిడి అబ్బులు, నందా ఐలయ్యమల్లెల శ్రీకాంత్, వసుపరి నరసింహులు , కూళ్ల సిద్ధులు,బండా శ్రీనివాస్,ఎగిడి రవి, మల్లెల శ్రీకాంత్, అనిల్ ,సిద్ధులు, కర్రె అజయ్, పరే రమేష్, సురేష్, కాన్రాజు. శివకుమార్ కురుమ సంఘం సభ్యులు ,పాల్గొన్నారు.

రాజాపేట: తెలంగాణ ప్రాంతంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన పోరాటంలో విసునూరు దొరల గడిలపై యుద్ధం చేసిన పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 96వ జయంతిని పురస్కరించుకొని సోమవారం పట్టణ కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద అదేవిధంగా పారుపల్లి, బొందుగుల, కురారం, సోమవారం, జాల, నమిల, వెంకటపురం అన్ని గ్రామాల్లో కురుమ సంఘం ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. గ్రామంలో భారీ చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ,గ్రామ సర్పంచ్ ఎడ్ల స్వరూప రామ్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాపోలు లక్ష్మారెడ్డి, కవిత తిరుపతిరెడ్డి,కురుమ సంఘం నాయకులు రావుల బాలరాజు, జూకంటి వీరయ్య, కాలే నరసింహులు, బర్మ శ్రీశైలం, రావుల ఉపేందర్, కడారు బాలయ్య,జూకంటి జానకిరాములు, కాలే విజయ్, తదితరులు పాల్గొన్నారు.

సోమన్న ఆశయాలను యువత పాటించాలి

నవతెలంగాణ- ఆలేరురూరల్

సొంటెం సోమన్న ఆశయాలను యువత ముందుండి సేవ కార్యక్రమాలు చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు .సోమవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో సొంతం సోములు 3వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. .ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్, సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, ,మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర రాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి ,సోమన్న యువసేన నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని బండ సోమవారం గ్రామానికి చెందిన మహిళ రైతు మజ్జిగ లక్ష్మీ (65) సంవత్సరాలు అనారోగ్యంతో మృతిచెందగా, ఆమె కుటుంబానికి చందుపట్ల బ్యాంకు తరఫున సోమవారం బ్యాంకు చైర్మన్ మందడి లక్ష్మి నరసింహ రెడ్డి రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు బూరుగు సౌజన్య లక్ష్మారెడ్డి, నల్ల లక్ష్మి, పెద్దింటి మల్లారెడ్డి, బ్యాంకు సీఈవో దంతూరి నరసింహ, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిని నియమించాలని వినతి

నవతెలంగాణ -వలిగొండ

వలిగొండ మేజర్ గ్రామపంచాయతీలో రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని కోరుతూ సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ మాట్లాడుతూ రెగ్యులర్ కార్యదర్శి లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు స్వామి శ్రీనివాస్ యాదగిరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు .

చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ -అడ్డగూడూరు



చిరుధాన్యాల ఆహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని సిడబ్ల్యూఓ కృష్ణవేణి తెలిపారు. సోమవారం మండలంలోని రైతువేదికలో పోషన్ పఖ్వాడ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వంటకాల స్టాల్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. గర్భిణులకు సామూహిక శ్రీమంతం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీదర్శనాల అంజయ్య, సీడీపీవో జోన్స్ ,ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీవో ప్రేమలత ,అంగన్వాడీ సూపర్ వైజర్ మధురమ్మ ,సర్పంచ్ లు నిమ్మనగోటి జోజి ,ఇటికాల కుమారస్వామి, మద్ది సత్తయ్య, వెరోనికమ్మ ,ఎంపిటిసి బట్ట వెంకటయ్య, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవ తెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో సోమవారం ఆలేరు పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ 6.వ వార్డ్ క్రాంతినగర్ లో కూళ్ల చంద్రమౌళికి రూ.60 వేల రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో 6.వ వార్డ్ కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కూల వెంకటేష్, సెక్రటరీ జనరల్ కుండే సంపత్, వార్డ్ అధ్యక్షులు వస్పరి బాలయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కూళ్ల సిద్దులు,పట్టణ ప్రధాన కార్యదర్శి పత్రి వెంకటేష్,యూత్ అధ్యక్షులు పూల శ్రావణ్, అంకిరెడ్డి కృష్ణ, పల్లె మహేష్, రాయపురం శేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



'కంటివెలుగు' దేశానికి వెలుగు

నవతెలంగాణ-చింతపల్లి

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమం దేశానికి వెలుగు అని వింజమూరు గ్రామసర్పంచ్ దండేటికార్ లలితాబాయ్‌మోహన్ అన్నారు.సోమవారం మండలంలోని వింజమూరు గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అన్నారు.మానవ శరీరంలో అన్నిటి కంటే ప్రధానమని తెలిసి కూడా కంటి చూపు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ శాశ్వతం గా చూపు కోల్పోతున్న లక్షలాది మందిని చైతన్య పరిచే,అదుకోవాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనల నుండి పుట్టినదే ఈ కార్యక్రమం అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ నిమ్మ శివకుమార్, డాక్టర్ ఆరోగ్యయా, వింజమూరు ఆరోగ్య కార్యకర్తలు సునీత, జ్యోతి,జనార్దన్, బాలు, ఆశా వర్కర్లు అరెకంటి యాదమ్మ బినమోని నవ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్. వార్డుసభ్యులు ఆరెకంటి భార్గవ్ ,వార్డుసభ్యులు యాచారం ఇందిరమ్మ, ఆరెకంటి మురళి దండేటికార్ నర్సింగ్,బినమోని వెంకటేష్, కంటాల శ్రీనివాస్,మిడిదొడ్డి పెద్దకృష్ణయ్య, యాచారం సత్యనారాయణ,సీత, శివ పాల్గొన్నారు.

పోషణ పక్షం కార్యక్రమ నిర్వహణ

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలంలోని గానుగుపల్లి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కారింగు హల్యమ్మ నర్సింహాగౌడ్ పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం పోషక ఆహారం అందించడం వల్లనే గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పోషకాలు కలిగి ఉంటున్నారన్నారు.ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్‌లో ప్రతిజ్ఞ చేయంచారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం లక్ష్మీ, అంగన్వాడీ టీచర్ కవిత, ఆశా కార్యకర్త అనిత, వీవోఏ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పోరాటస్ఫూర్తి దొడ్డి కొమురయ్య

నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణ సాయిధరైతాంగ పోరాటంలో అసువులు బాసి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ధీశాలి త్యాగశీలి దొడ్డి కొమురయ్య అని, ఆయన త్యాగం మరువలేనిదని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులుయాదవ్ కొనియాడారు.మండలకేంద్రంలో సోమవారం దొడ్డి కొమురయ్య 86 వ జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి రైతాంగ పోరాటంలో దేశముఖ్ దొరలు,పటెండ్ల కసాయి తూటాలకు చిన్న వయసులోనే అమరుడైనాడని ఆయన అమరత్వమే తెలంగాణ పోరాటం తీవ్ర రూపు దాల్చిందన్నారు.జనగామ జిల్లాకు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీయువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మోర మధుయాదవ్,ఘనపురం శంకర్,మేకల శివయాదవ్,బెజవాడ అనిల్‌గౌడ్,కాంచాని సైదులుయాదవ్,గణేష్,మాల మహానాడు నాయకులు భూతం అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాలో అవినీతిని ఆరికట్టాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని రేషన్‌షాప్-1 అవినీతి జరుగుతుందని అరికట్టాలని కోరుతూ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ సోమవారం అదనపు కలెక్టర్ భాస్కరావుకు వినతిపత్రం అందజేశారు.రేషన్ దుకాణం-1 లో 150 క్వింటాళ్ల బియ్యం కల్పించడం లేదని స్థానిక అధికారులకు ఫిర్యాదు చేశారని అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేసి 37.7 క్వింటాళ్ల బియ్యం లేనట్టు గుర్తించి అతనిపై కేసు నమోదు చేశారన్నారు.వాస్తవానికి 150 క్వింటాళ్ల బియ్యం మాయమైందని చెప్పారు.ఇదే తరహాలో పట్టణంలోని అన్ని రేషన్ దుకాణాల్లో అవినీతి జరుగుతుందని, సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.పేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతుందని ఆరోపించారు.స్పందించిన అదనపు కలెక్టర్ వెంటనే విచారించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

స్పిల్‌వే పనుల పరిశీలన

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో రూ.20 కోట్ల రూపాయలతో చేపడుతున్న స్పిల్‌వే పనులను డ్యామ్ సీఈ అజయ్‌కుమార్ సోమవారం పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిపుణుల కమిటీ సూచన మేరకే పనులను చేపడు తున్నా మన్నారు.అనుకున్న గడువులోగా పనులను పూర్తి చేస్తామని తెలిపారు.ఆయన వెంట ఈఈ మల్లికార్జున, డీఈలు,ఏఈలు, సిబ్బంది ఉన్నారు.

నిత్యం సమాజ శ్రేయస్సు కోసం పరితపించిన ఈదర

నవతెలంగాణ కోదాడరూరల్

వామపక్ష భావజాలాల్ని పుణికి పుచ్చుకొని సమాజాన్ని చైతన్యపరిచేందుకు నిత్యం సమాజ శ్రేయస్సుకోసం పరితపించే వ్యక్తి ఈదర సత్యనారాయణ అందరికీ ఆదర్శ ప్రాయుడని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డిలు అన్నారు.సోమవారం పట్టణంలోని ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ ఫంక్షన్‌హాల్‌లో మేకల వెంకట్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సంతాపసభలో వారు పాల్గొని మాట్లాడారు.ఉపాధ్యాయ, ఉద్యమ నేతగా, పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడిగా అందరి ఆదరాభిమానాలు చూరగొన్నారన్నారు.యూటీఎఫ్ సంఘం బలోపేతానికి వారు ఎనలేని కృషి చేశారన్నారు.వారి మృతి ఉపాధ్యాయ సంఘాలకు తీరని లోటన్నారు.జనవిజ్ఞాన వేదిక ద్వారా సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, అశాస్త్రీయవిధానాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు వారు విశేష కృషి చేశారన్నారు.వారి ఆకస్మిక మరణం వారి కుటుంబంతో పాటు సమాజానికి తీరని లోటు అన్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి ముత్యాలు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, మాజీ టీఆర్ఎస్ ఇన్చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మెన్ ముత్తవరపు పాండురంగారావు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి



ఎర్నేనిబాబు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అందె సత్యం, సీపీఐ నాయకులు గన్న చంద్రశేఖర్, దొడ్డ నారాయణ, కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, జుట్టుకొండ బసవయ్య, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు,రావెళ్ల సీతారామయ్య, పెదనాటి వెంకటేశ్వరరావు, ముత్తవరపు రామారావు,అరుణ, పీఏసీఎస్ చైర్మెన్ నలజాల శ్రీనివాసరావు, తుమ్మలపల్లి భాస్కర్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, అప్పారావు, కుటుంబసభ్యుల పాల్గొన్నారు.

పగిలిన మిషన్ భగీరథ మెయిన్ పైపులైన్

- ఎగిసి పడుతున్న తాగు నీళ్లు
- 20 గ్రామాలకు తాగు నీళ్లు బంద్

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని కోమటికుంటతండా పంచాయతీ పరిధిలోని బాసోనిబావి గ్రామపరిధిలో 15 గ్రామాలకు నీరందించే మిషన్ భగీరథ పైపులైన్ పగిలి తాగునీరు వృథాగా పోతోంది. గుర్తు తెలియని వ్యక్తులు కొంతమంది మట్టిని తరలించేందుకు ప్రయత్నంచేస్తుండగా సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో పైపులైన్ పగిలిందని స్థానికులు పేర్కొంటున్నారు.దీంతో మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు



తెలుస్తుంది.రహదారిపై భగీరథ పైపులైన్ పగలడంతో మంచినీరు వృథాగా నేలపాలు అవుతోంది.ఉదయం నీరు ఒక్కసారిగా బయటికి రావడంతో అదుపు చేయలేకపోయారు.రంగారెడ్డిగూడెం నుంచి పులిచర్ల, వద్దిపట్ల, ఉట్లపల్లి, గేమ్యానాయక్‌తండా, బాసోని బావితండా, కోమటికుంటతండా, పర్వే దుల,పాల్తీతండా,చలకుర్తి,,నెల్లికల్, ఎర్రచెరువు తండా గ్రామాలకు తాగునీరు అందడం లేదు.విషయం తెలుసుకున్న మిషన్‌భగీరథ అధికారులు సాయంత్రం నాలుగుగంటలకు మరమ్మతులు చేపట్టేందుకు నీటి విడుదల నిలిపివేశారు.పగిలిన ప్రాంతంలో వంపుగా ఉండడంతో నీళ్ళన్ని పోయేసరికి చాలా సమయం పడుతుంది.రేపు ఉదయం మరమ్మతులు చేపడుతామని పెద్దవూర ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పంకజ్‌శర్మ తెలిపారు. పైప్‌లైన్ ఎవరో కొంత మంది మట్టి తవ్వేందుకు రాగా పైపు పగలగానే అక్కడి నుండి వెళ్లిపోయినట్టు తెలిసింది.రేపటి వరకు మరమ్మతులు చేపట్టి తాగునీటిని యథావిధిగా సరఫరా చేస్తామన్నారు.



భద్రత విషయంలో నిర్లక్ష్యం తగదు

- నాగార్జునసాగర్ డిప్యూటీ కమాండెంట్ కే.బ్రహ్మాచారి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

భద్రత విషయంలో నిర్లక్ష్యం తగదని నాగార్జునసాగర్ డిప్యూటీ కమాండెంట్ కే.బ్రహ్మాచారి అన్నారు.నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో టీఎస్ఎస్పీఎఫ్ కమాండెంట్ కార్యాలయంలో నాగార్జునసాగర్ యూనిట్ టీఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్‌గా విధులు (ర్వహిస్తున్న చంద్రశేఖర్ బదిలీపై టీఎస్ హైకోర్టుకు వెళ్తున్న సందర్భంగా ఎస్పీఎఫ్ సిబ్బంది సోమవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.అనంతరం నాగార్జునసాగర్ యూనిట్‌కు డిప్యూటీ కమాండెంట్‌గా కే.బ్రహ్మాచారి నూతన బాధ్యతలు తీసుకున్న సందర్భంగా సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం బదిలీపై వెళ్తున్న చంద్రశేఖర్‌ను సిబ్బంది సన్మానించారు.అనంతరం నూతన డిప్యూడీ కమాండెంట్ బ్రహ్మాచారి మాట్లాడుతూ విధినిర్వహణలో క్రమశిక్షణ,ఓర్పు చాలా అవసరమన్నారు.ఇతరుల విషయంలో మర్యాదలు ఇచ్చిపుచ్చుకోనే ధోరణి కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డ్యామ్ ఈఈ మల్లికార్జున రావు, ఎస్పీఎఫ్ డ్యామ్ ఆర్ఐ భాస్కర్,జెన్‌కో ఆర్ఐ నరేష్,డ్యామ్ ఎస్ఐ విజయ్‌కుమార్, జెన్‌కో ఎస్సై కొట్టాల వెంకటేశ్వర్లు,ఏఎస్ఐ నర్సింహులు,దయానంద్,వెంకటేశ్వరరెడ్డి,సక్రూ,డీడీ.రెడ్డి, ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

బూడిద సత్తమ్మకు నివాళి

నవతెలంగాణ-మర్రిగూడ

ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ మాతృమూర్తి బూడిద సత్తమ్మ సోమవారం ఉదయం అనారోగ్యం కారణంగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్ భిక్షమయ్యగౌడ్ నివాసానికి వెళ్లి సత్తమ్మ భౌతికదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

మిల్లెట్స్ ఉపయోగాలపై అవగాహన

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అనుముల పరిధిలోని ఆదర్శ పాఠశాల నందు సోమవారం మిల్లెట్స్ ఉపయోగత రక్తహీనతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, సీడీపీఓ గంధం పద్మావతి, సూపర్వైజర్ వెంకాయమ్మ, గౌసియా, ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేషు, ఉపాధ్యాయులు రవి, శంకరయ్య, ఉపాధ్యాయురాలు సైదమ్మ, పర్వీన్, నిర్మల ,ఆదిలక్ష్మి, పుష్ప, దేవి పాల్గొన్నారు.

మర్రిగూడ : పోషణ్ అభియాన్, పోషణ పక్షంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు హిమోగ్లోబిన్ టెస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం అరుణ,ల్యాబ్ టెక్నీషియన్, అంగన్వాడీ టీచర్ రమా పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : అత్యధిక పోషక విలువలు గల చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండవచ్చని ఐసీడీఎస్ సీడీపీఓ గంధం పద్మావతి, సర్పంచులు ఆంగోత్ నీలా,బాజు, ఎంపీటీసీ ఆంగోత్ అంమ్లి అన్నారు.మండలంలోని రంగూండ్ల, బోయగూడం, పిల్లిగుండ్లతండా,యల్లాపురంతండా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలలో పోషన్ పక్షం నిర్వహించారు.అంగన్వాడీ కేంద్రాలలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాలను ప్రదర్శించి గర్భిణీ ,బాలింతలకు వాటి ఉపయోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నాగమణి,యాదమ్మ,విజయలక్ష్మి ,అంగన్వాడీ టీచర్లు,గర్భిణులు,బాలింతలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ పేదింటిఆడబిడ్డలకు వరం

ఎమ్మెల్యే రమావత్‌రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ పథకాలు కొండంత భరోసానిస్తున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి మండలానికి చెందిన 8 మందికి రూ.8 లక్షలు, చందంపేట మండలానికి చెందిన 14 మందికి రూ.14 లక్షలు కల్యాణలక్ష్మీ చెక్కులను, చీరలను ఎమ్మెల్యే అందజేశారు.ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ మాధవరం దేవేందర్రావు, రైతుబంధుమండల అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్,రాజినేని వెంకటేశ్వర రావు, మల్లారెడ్డి, నాగార్జునరెడ్డి, అనంతగిరి, మోహన్ కృష్ణ, శంకర్, నె(వ్రానాయక్, బొడ్డుపల్లి కృష్ణ, రవి, రమేష్, తహసీల్దార్ పాల్గొన్నారు.





ఆగిన న్యాయ శాఖ పరీక్ష

- సర్వర్ డౌన్ కారణంగా వాయిదా
- న్యాయంచేయాలని ఆందోళన చేసిన అభ్యర్థులు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో మొన్న పేపర్ లీకేజీతో నిరుద్యోగులు సతమతమవుతుంటే సోమవారం తాండూరు లో సోషల్ మీడియాలో పదవ తరగతి ప్రశ్న పత్రం పేపర్ లీకేజ్ సంఘటన నలుగురిని కుదిపేసింది. తాజాగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీలో జరగాల్సిన న్యాయశాఖ పరీక్ష సర్వర్ డౌన్ కారణంగా పరీక్ష పేపర్ డౌన్ లోడ్ కాకపోవడం తో వాయిదా పడింది. దీనితో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అభ్యర్థులు పరీక్ష కేంద్రం ముందు బైఠాయించి ఆందోళన చేశారు.సోమవారం న్యాయ శాఖలోని డిస్ట్రిక్ట్ కోర్టులో జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు మూడవ సెషన్ పేపర్ ఆన్ లైన్ ద్వారా పరీక్ష నిర్వహించాల్సి ఉంది.ఉదయం రెండు సెషన్లలో పరీక్ష నిర్వహించగా మూడో సెషన్ మధ్యాహ్నం 4.45 నుండి 6.45 వరకు జరగాల్సిన మూడో సెషన్ పరీక్ష సర్వర్ డౌన్ లోడ్ కాకపోవడం తో పేపర్ డౌన్ లోడ్ కాలేదు. దీనితో అర్ధాంతరంగా సాయంత్రం 6గంటల తర్వాత పరీక్ష వాయిదా వేస్తున్నట్లు, త్వరలోనే పరీక్ష తేదీలను వెబ్ సైట్ లో ప్రకటిస్తారని సెంటర్ నిర్వాహకులు తెలపడంతో ఎలాంటి సమాచారం లేకుండా వాయిదా ఎలా వేస్తారని ప్రశ్నిస్తూ సుమారు 150 మంది అభ్యర్థులు కాలేజీ ముందు ఆందోళన చేశారు. దీనితో పోలీసులు సెంటర్ వద్దకు చేరుకొని అభ్యర్థులకు నచ్చ జెప్పే ప్రయత్నం చేసినప్పటికి అభ్యర్థులు న్యాయం చేయాలంటూ భీష్మించుకుని కూర్చోవడంతో పోలీసులు కొంతమంది అభ్యర్థులను స్టేషన్ కు తరలించారు.దీంతో అభ్యర్థులు అక్కడి నుండి వెళ్ళిపోయారు.



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మర్రిగూడ

బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసనగా సోమవారం మర్రిగూడ మండలకేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహాగౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరుపంగి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు బేత వెంకటేష్‌యాదవ్, దామెర జీవన్, పంతంగిసుధాకర్, సురిగి రమేష్, సిద్ధాపురం జంగయ్య, నక్క కిరణ్, కారింగు దేవేందర్, గోవిందు, యాదయ్య,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సదరం సర్టిఫికెట్‌కు కొన్ని వెసులుబాట్లు కల్పించాలి

నవతెలంగాణ-మర్రిగూడ

సదరం సర్టిఫికెట్లు తీసుకోవడంలో వికలాంగులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని కొన్ని వెసులుబాటు సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఫ్లోరోసిస్ పోరాట సమితి కన్వీనర్ కంచుకట్ల సుభాష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సదరం వెబ్‌సైట్ సమస్యలు పరిష్కరించాలని, నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ రక్కసికి బలైన వారెందరో ఉన్నారన్నారు.వారికి 30 శాతం నుండి 100 శాతం వరకు అంగవైకల్యం ఉన్నా సదరం సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు.సదరం సర్టిఫికెట్ల కోసం జిల్లా కేంద్రాలకు రావాలంటే వికలాంగుల రాకపోకలకు తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని, వారికి అందుబాటులో ఉన్న మండల ప్రైమరీ హెల్త్ సెంటర్‌లోనే సదరం సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని పేర్కొన్నారు.బయోమెట్రిక్ తప్పనిసరి కావటంతో మీసేవ సెంటర్లో గంటల కొలది వేచి ఉండవలసి వస్తుందని,మంచానికే పరిమితమైన వికలాంగుల సమస్యలు వర్ణరహితమని,దీనికి ప్రత్యామ్నాయ పద్ధతుల అవలంబించి, సదరన్ క్యాంప్ సమయాన్ని చ్చించాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

తెలంగాణలో బీఆర్ఎస్ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి విజయఢంకా మోగించేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు సమన్వయంతో పనిచేసి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి,ఆత్మీయ సమ్మేళన నల్గొండ జిల్లా ఇన్‌చార్జి కడియం శ్రీహరి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు.సోమవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యెల్గూరి వల్లపరెడ్డి అధ్యక్షతన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం అంగడిపేట స్టేజి వద్ద శ్రీ సాయిమణికంఠ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణలో బడుగు,బలహీన వర్గల అభ్యున్నతి కోసం ఆదర్శవంతమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్దే అన్నారు.ఉనికి కోసం కాంగ్రెస్ ఆరాటపడితే,మతం పేరుతో బాజపా చౌకబారు రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు.రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుంటే కాంగ్రెస్,బాజపా నాయకులు అసత్యపు ప్రచారాలు చేస్తుందని,కార్యకర్తలు వీటిని తిప్పికొట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్



ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితానర్సింహ,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోటకురి పరమేష్ యాదవ్,ఎంపీటీసీల ఫోరం మండలఅధ్యక్షుడు బన్సీలాల్,సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు మునగాల అంజి రెడ్డి,యువజన అధ్యక్షుడు చంద్రు నాయక్,బిసి సెల్ అధ్యక్షుడు బి. మహేందర్,ఎంపీటీసీలు,సర్పంచులు,గ్రామాల అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

59 జీవో ప్రకారం అర్హులకే క్వార్టర్స్‌ను కేటాయించాలని ఆందోళన

నవతెలంగాణ-నాగార్జునసాగర్

అర్హులకు కాకుండా క్వార్టర్స్‌ను అనర్హులకు కేటాయిస్తున్నారని నాగార్జునసాగర్ ఎస్ఈ కార్యాలయం ముందు ఎన్ఎస్పీ ఉద్యోగులు సోమవారం విధులు బహిష్కరించి ఆందోళనకు దిగారు.అనంతరం ఎన్ఎస్పీ సీఈ అజయ్‌కుమార్‌కు ఉద్యోగులు వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ...నందికొండలో నివాసం ఉంటున్న వారి ఇండ్లను ఇటీవల కాలంలో 58,59 జీవో ప్రకారం క్రమబద్ధీకరణ చేపట్టారని ఈ క్రమబద్ధీకరణలో అవకతవకలు జరిగాయని,ఎన్ఎస్పీ పోల్ లో ఉన్న 260 ఇండ్లలో 30 ఇండ్లను 59 జీవో ప్రకారం క్రమబద్ధీకరించారని మరికొంతమందికి 59 జీవో వర్తించదనడం సరికాదన్నారు.ఎన్ఎస్పీ ఉద్యోగులందరికి 59 జీవో ప్రకారమే ఇండ్లను క్రమబద్ధీకరించేలా అధికారులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని తెలిపారు.ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు రాములు యాదవ్, రాజా,శంకర్,చంద్రమౌళి, రాజా,శ్రీనివాస్‌రెడ్డి, అలిపిరి శ్రీను,బాలేశ్వర్,నాగార్జున,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

నవతెలంగాణ-పెద్దవూర

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందిన సంఘటన సోమవారం పెద్దవూర మండలంలో జరిగింది.ఎస్ఐ పరమేష తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం జానపడు గ్రామానికి చెందిన నెల్లూరి మధుసూదన్‌రావు అలియాస్ మధుబాబు (46) అను అతను తన వ్యాపార రీత్యా కల్వకుర్తి నుండి మిర్యాలగూడకు టీఎస్-08-ఈక్యు -5558 గల కారులో వస్తుండగా ఆదివారం అర్ధరాత్రి తరువాత సుమారు 12.30 సమయంలో పెద్దవూర మండలంలోని పిన్నవూర గ్రామం శివారులోకి వచ్చేసరికి కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నెంబర్ టీఎస్ -17-జెడ్-0010 గల బస్సు మల్లేపల్లి వైపు వెళ్తూ మధుసూదన్‌రావు అలియాస్ మధుబాబు కారును ఢీ కొట్టడంతో కారు నుజ్జు నుజ్జయ్యింది.ఆర్టీసీ బస్‌ముందు భాగం ధ్వంసమైంది. ఈ ఘటనలో మధుసూదన్‌రావు అక్కడికక్కడే మరణించారు.మృతుడి భార్య హిమబిందు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రశాంతంగా ముగిసింది 'పది' తెలుగు పరీక్ష

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలో సోమవారం పదవ తరగతి తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నతపాఠశాలలో 240, గిరిజన ఆశ్రమ పాఠశాలలో 160 మంది విద్యార్థులు మొత్తం 400 మంది పరీక్షలకు హాజరయ్యారు.అన్ని సెంటర్లలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా మంచినీళ్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచాలని జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వులు జారీ చేశారు.కానీ ఇక్కడ మొదటి రోజే విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడ్డారు.ఈ సెంటర్‌లో 240 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా మరో 10 మంది ఇన్విజిలేటర్లు ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక చీఫ్ కసోడియన్, ఒక ఏఎన్ఎం వారందరికీ చల్లని ప్యూరిఫైడ్ వాటర్ ఏర్పాటు చేయాల్సి ఉండగా వారందరికీ కేవలం రెండు క్యాన్ల వాటర్ మాత్రమే ఏర్పాటు చేశారని విద్యార్థులు తెలిపారు.వేసవిలో 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉన్నాయి.మరో వారం వారం రోజుల పాటు పరీక్షలు జరుగనున్నాయి.పెరగనున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు కూల్‌వాటర్ నీళ్ల క్యాన్లు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.సెట్టింగ్ స్క్వాడ్ పరీక్షాకేంద్రాలను తనిఖీ నిర్వహించారు.స్థానిక ఎస్ఐ పరమేష్ తన సిబ్బందితో రెండుసెంటర్‌లలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

చిట్టిపోలు యాదగిరి ఘనసన్మానం

నవతెలంగాణ-పెద్దవూర

రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా హాలియాకు చెందిన చిట్టిప్రోలు యాదగిరి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సందర్భంగా సోమవారం ఆర్యవైశ్య సంఘం మండల సభ్యులు మండల కేంద్రంలో యాదగిరిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంచి సంబురాలు చేసుకున్నారు. సన్మానించిన వారిలో ఆర్య వైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు పోల సైదులు,చిన్ని బ్రహ్మారావు,ఆర్య వైశ్యసంఘం మండల అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్, మండల ప్రధానకార్యదర్శి మిట్టపల్లి కిరణ్‌కుమార్,కోశాధికారి దాసశంకర్,కార్యవర్గ సభ్యులు గిరిబాబు,శింగిరికొండ వెంకన్న,నవీన్, గంధం ప్రవీణ్‌కుమార్ వున్నారు.



ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

- 8 మంది విద్యార్థులు గైర్హాజరు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభ ˘మయ్యాయి.మిర్యాలగూడ పట్టణంలోని 12 కేంద్రాల్లో 2483 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉడగా 2475 మందు విద్యార్థులు హాజరయ్యారు.8 మంది విద్యార్థులు అయ్యారు పరీక్షలను ఫ్లయింగ్‌స్క్వాడ్ అరుంధతి, బాలాజీనాయక్ తనిఖీ చేశారు ప్రశాంతంగా పరీక్షలు జరిగాయి.గంట ముందే పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించారు.పరీక్షాకేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

టెన్త్ పేపరు లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలి

నవతెలంగాణ-దేవరకొండ

పదవ తరగతి తెలుగు పేపర్ వాట్సాప్ ద్వారా లీకేజీపై సమగ్ర విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ కార్యదర్శి బూడిగ వెంకటేష్ డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలో నిర్వహించిన సంఘం డివిజన్ కమిటీ అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.వికారాబాద్ జిల్లా తాండూరులో పరీక్ష ప్రారంభమైన గంటకే తెలుగు పరీక్ష పేపర్ బయటకు రావడం ప్రభుత్వ నిర్లక్ష్యమేనన్నారు.లక్షలాది మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని వారికి ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్రమైన విచారణ జరిపించాలని విద్యాశాఖను ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు.ప్రశ్నాపత్రం లీకైన పరిధిలో నిర్లక్ష్యం వహిస్తున్న డీఈవో, ఎంఈఓలను వెంటనే సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఆధ్వరంలో పెద్దఎత్తున ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్, శివ, హరి రామ్, హేమంత్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-పెద్దవూర

మండలకేంద్రంలో ఈ నెల 5వ తేదీన రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో స్థానిక ఎంఎల్ఏ నోముల భగత్ ఆధ్వర్యంలో జరుగ నున్న బీఆర్ఎస్ ఆత్మీయసమ్మేళనం విజయవంతం చేయాలని జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.సోమవారం మండలకేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో సన్నాహక సమావేశం లో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్‌రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి,షేక్ బషీర్, బోయ నరేందర్‌రెడ్డి, మునిరెడ్డి,మైనారిటీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్‌కెఅబ్బాస్,వైస్‌చైర్మెన్ రామలింగయ్య, పొదిల శ్రీను, శివాజీ కిషన్‌నాయక్,మండల యూత్ నాయకులు మెండే సైదులు,కొట్టే బాలయ్య,మల్లికార్జున్, సతీష్, మోహన్‌రెడ్డి,శశిధర్‌రెడ్డి, రామస్వామి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన కత్తుల పార్వతమ్మ (65), ఆగు మల్లయ్య(70) అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాలకు రూ.5వేల చొప్పున రూ.10వేల ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి తండ్రి ఎడ్ల సుదర్శన్ రెడ్డి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నకరేకంటి ఎల్లయ్య, మండల సరిత నరసింహ, ఎడ్ల సంజీవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి, కర్రె రమేష్, పినికేసి గోపాల్ రెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి, పాశం సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.



వైద్యులకు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం 50 రోజులు పూర్తయిన సందర్భంగా సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని 10వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ బొడిగె అరుణబాలకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి, స్వీట్లు పంపిణీచేశారు. అనంతరం డాక్టర్ కాటంరాజును పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఆశా వర్కర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ సత్యనారాయణ, డాక్టర్ జయంత్, వార్డు ఆఫీసర్ బొంగు వెంకటేశ్, అంగన్‌వాడీ టీచర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఓయూ నిరుద్యోగ విద్యార్థి సదస్సుకు హాజరైన హరిశంకర్

నవతెలంగాణ -ఆలేరుటౌన్

హైదరాబాద్, తార్నక, ఉస్మానియ యూనివర్సిటీ లో ఓయూ జాక్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీఎస్పీఎస్సీ, గ్రూప్1 పేపర్ లీకేజీ పైన ఓయూ విద్యార్థి , నిరుద్యోగుల ప్రతిస్పందన పబ్లిక్ హియరింగ్ సమావేశం బీజేపీ టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మెన్ విఠల్ అధ్యక్షతన సోమవారం నిర్వహించగా, టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు, భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ , మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి తో కలసి, ఉమ్మడి నల్లగొండ ఖమ్మం వరంగల్ జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి, సుధాగాని ఫౌండేషన్ చైర్మన్ , సుదగాని హరిశంకర్ గౌడ్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. .ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రిటైర్డ్ డి.జి.పి కృష్ణ ప్రసాద్ , రిటైర్డ్ ప్రిన్సిపల్ సెక్రటరీ చంద్రవదన్, యస్. యస్.కుమార్ , ఓ.యు జె.ఎ.సి బట్టు శ్రీహరి నాయక్ , గద్దల అంజిబాబు , తూము నవీన్ యాదవ్ , శివరాత్రి ప్రశాంత్ , నెహ్రూ నాయక్ , గడ్డం శ్రీనివాస్ , అంజనేయులు ,శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థి, నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు..

వికలాంగులకు ఉచిత బస్‌పాస్‌లు పంపిణీ

నవతెలంగాణ- ఆలేరుటౌన్

మండల కేంద్రంలో సోమవారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి , బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య ఫౌండేషన్ ద్వారా వికలాంగులకు ఉచిత బస్సు పాసులను యాదగిరి గుట్ట బస్ డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ , బేబీ హెచ్ పి ఎస్ గుజ్జ అశోక్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఎజాజ్ ,జిల్లా వల్లపు ఉప్పలయ్య, బీమాగాని ప్రభు, కాసుల భాస్కర్, సుకరి విక్రమ్, బూడిగే శ్రీను, ఉదరి ఆంజనేయులు, ముదేపాక నర్సయ్య, ఎండీ బాబా, జావీద్, కారే శ్రీను, బీమాగాణి సాయిరాం, చంటి తోపాటు వికలాగులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూం ఇండ్ల ఎంపికలో ప్రత్యేక అధికారిని నియమించాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

పట్టణంలో సింగన్నగూడెం లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులైన వారికి కేటాయించుటకు జిల్లా స్థాయిలో 'ప్రత్యేక అధికారిని' నియమించాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌ను కోరారు. డబుల్ బెడ్ రూం ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించుటకు మొదటి విడతలో పంచాయతీ రాజ్ ఉద్యోగులు,రెండవవిడుత లో రెవెన్యూ అధికారులు విచారణ చేసారని, కానీ వారు సమగ్ర విచారణ చేసి వివరాలు సేకరించలేదని తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయుటకు ప్రత్యేక అధికారిని నియమించి, సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ -కేతపల్లి

నేడు మండలకేంద్రంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. మండల కేంద్రంలోని జ్యోతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న సభ ఏర్పాట్లను సోమవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆత్మీయ సమ్మేళన సభకు అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులను కార్యకర్తలను అధిక సంఖ్యలో తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరారు.

గ్రామపంచాయతీ రివిజన్ రికార్డులను అందజేయాలని 52 సార్లు అర్జీ పెట్టుకున్న బాధితుడు

- రికార్డులు అందుబాటులో లేవని చెప్తున్న అధికారులు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ప్రజావాణిలో తమ సమస్యలు పరిష్కారం అవుతాయని, జిల్లా కలెక్టర్ తమ సమస్యలకు పరిష్కరిస్తారని గంపెడు ఆశతో జిల్లా నలుమూలల నుంచి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి సామాన్యులు వస్తుంటారు. కలెక్టర్ తమ సమస్యలను పరిష్కరిస్తారని తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామానికి చెందిన మెరుగు సత్యనారాయణ తన ప్లాటుకు సంబంధించిన 1-117,1-174,2-107,2-12, 1-173,1-175 22 సంవత్సరం నుంచి 2017 వరకు గ్రామపంచాయతీ రికార్డులో గల రివిజన్ రికార్డును అధికారులకు అర్జీ పెట్టుకున్న స్పందించకపోవడంతో గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ కార్యదర్శి మొదలుకొని ఎంపీడీవో , డీపీఓ, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు, అయినా వారు స్పందించకపోవడంతో సమాచార హక్కు చట్టం దరఖాస్తు చేశారు. సమాచార హక్కు చట్టం



ప్రకారం దరఖాస్తు చేసిన సమాచారం ఇవ్వకపోవడంతో సమాచార హక్కు చట్టం కమిషనర్ సైతం ఆశ్రయించాడు. ఇలా కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారి వరకు కూడా వెళ్లాడు . అయినప్పటికీ తమకు సంబంధించిన ఇంటి నెంబర్ కు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని పంచాయతీ కార్యదర్శి నుంచి మొదలుకొని కలెక్టర్, సమాచార హక్కు చట్టం కమిషనర్ సైతం ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఇప్పటివరకు అధికారుల చుట్టూ 52 సార్లు చుట్టూ తిరిగినట్లు బాధితుడు వాపోయాడు.

రికార్డులు ఉన్నాయా లేవా తెలపాలి... బాధితుడు మెరుగు సత్యనారాయణ...

గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ,పంచాయతీ , పంచాయతీ కార్యదర్శి ఇద్దరు సమస్యను పట్టించుకోకపోవడంతో డిసెంబర్ 4వ తేదీ 2020 సంవత్సరం నుంచి మార్చ్ 2023 వరకు ఈ సమస్యపై పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో ఇష్టం వచ్చినట్లు రికార్డులను మార్చుతున్నట్లు, రికార్డులను మార్చే అధికారం ఎవరిచ్చారని వాపోయాడు. డిజిటల్ ఇండియా, ఈ పంచాయతీ పేరుతో అన్ని రికార్డులు ఆన్లైన్లో అందుబాటులో ఉంటాయని చెప్తున్నా ప్రభుత్వాలు క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా రికార్డులను తారుమారు చేసే అధికారులపై అనగా కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ఎవరు ఉన్న వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.



గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీ చేయాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీ చేయాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఉపేందర్ రెడ్డి , జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా క్రిష్ణకు జిఎంపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు మాట్లాడుతూ జిల్లాలో రెండవ విడతలో భాగంగా 15000 మంది లబ్దిదారులకు 315000 గొర్రెలు రావల్సి ఉందన్నారు. జిల్లాలో మిగిలిన లబ్ధిదారులకు నగదు బదిలీ ప్రవేశపెట్టాలని,మొదటి విడతలో వలె దళారుల ప్రమేయం లేకుండా అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, నచ్చిన గొర్రెలు ఇష్టమొచ్చిన చోట కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించాలని, తద్వారా గొల్లకురుమల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించేలా తమరు కృషి చేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మ జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణ,బుడుమ శ్రీశైలం జోగు శ్రీను,జిల్లా కమిటీ సభ్యులు పాక జహంగీర్, ర్యాకల శ్రీనివాస్, తెల్దారి మల్లేష్, దయ్యాల మల్లేష్ పాల్గొన్నారు.

నైజాం తూటాలకు బలైన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

నవ తెలంగాణ -చండూర్

గట్టుప్పల మండలం లోని తెరట్ పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో దొడ్డి కొమురయ్య 96వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షుడు గొరిగే సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కడవెండి గ్రామంలో నైజం విసునూరు దొరలకు దేశ్ముకులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో వారు జరిపిన కాల్పుల తూటాలకు ఎదురొడ్డు పోరాడి మరణించిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలిగే లింగస్వామి, పగిళ్ల బిక్షం, గొరిగి శంకర్, అచ్చిన శంకర్ బండ నరేందర్ వల్లూరి శ్రీశైలం మలిగే హరికృష్ణ అచ్చిన బీరప్ప అచ్చిన రాములు మలిగే రామస్వామి బండ స్వామి బండ రవితేజ తదితరులు పాల్గొన్నారు

పౌష్టికాహారంతో ఆరోగ్య సమస్యలు దూరం

నవతెలంగాణ -కేతపల్లి

పౌష్టికాహారంతో ఆరోగ్య సమస్యల్ను దూరం అవుతాయని కేతేపల్లి తాసిల్దార్ ఎం మధుసూదన్ రెడ్డి అన్నారు. . సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ తరపున సామూహిక శ్రీమంతాలు, పోషణ పక్వాడా పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీ పెరుమాళ్ళ శేఖర్ ,జెడ్పిటిసి శ్రీమతి బొప్పాయి స్వర్ణలత ,మండల ఉపాధ్యక్షురాలు పెద్ద భాస్క మాధవి, తాసిల్దారు మధుసూదన్ రెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే రమేష్ దీన్ దయాల్ ఐకెపి ఏపీ ఎం యాదమ్మ ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీమతి కళావతి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు మరియు బాలింతలు తల్లులు హెల్త్ డిపార్మెంట్ సూపర్వైజర్ గారు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

– అదనపు కలెక్టర్ భాస్కరరావు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అందించిన వినతులు, ఫిర్యాదులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలన్నారు. భూసంబంధిత సమస్యలు, ల్యాండు సర్వే, రెండు పడక గదుల ఇండ్లు, పంచాయితీ రాజ్ శాఖ ,ఇతర శాఖల కు సంబందించిన 37 దరఖాస్తులు అంద చేశారు. హమాలీ ఛార్జీలు పెంచాలని మహిళా కార్మికులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి ఇ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డి ఎస్ ఓ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏ. ఓ మోతి లాల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇడికుడ చిదానందంకు డాక్టరేట్

నవ తెలంగాణ -చండూర్

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేటకు చెందిన ఇడికుడ చిదానందం ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేటు పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో "పెన్నా శివరామకృష్ణ సాహిత్యం- సమగ్ర అధ్యయనం " అనే అంశం మీద పర్యవేక్షకులు ఆచార్యులు డా. ఎస్. రఘు ఆధ్వర్యంలో ఇడికుడ చిదానందం పరిశోధనకు గాను యూనివర్సిటీ అధికారులు డాక్టరెట్ ను ప్రకటించారు. ఈయన ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా మంచాల మండలం, తిప్పాయిగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో , తెలుగు భాషోపాధ్యాయులుగా పని చేస్తున్నారు . కవిగా ఈయన బాసర సహస్ర కవితోత్సవము లో " కవి మిత్ర" బిరుదును, తెలుగు వెలుగు ఫాండేషన్ ఉగాది పురస్కారాన్ని, విశ్వకర్మ పీఠం (గుంటూరు) వారి " విశ్వకర్మ విభూషణ్" పురస్కారాలను పొందారు. అంతేకాకుండా ఉపాధ్యాయ వృత్తిలో వీరు చేస్తున్న సేవలకు గాను 2022 లో రంగారెడ్డి జిల్లా మంచాల మండల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది.తెలంగాణ సాహిత్యాలకు సంబంధించిన అంశాలను " తెలుగు సాహిత్య నందనం " అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు.తనని ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు, మిత్రులకు,ఉపాధ్యాయులకు, ఆచార్యులకు, పరిశోధకులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.